To,
M. R. Ry.,




నెల్లూరుజిల్లా జమీందారీ రైతు సంఘ పక్షమున ప్రకటింపబడు వారపత్రిక.

సంపుటము॥ ౧. శనివారము 29-8-1931. నెల్లూరు. సంచిక ౨౧.

## ముల్లు—మొగ్గ.

హాలికుడు.

పదేండ్లకుగా యీ సంవత్సరం మన నెల్లూరులో ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు కమిటీ కూడింది. అఖిల భారత కాంగ్రెసువారికి దక్షిణభారతమంటే ఎంత నిరాదరణో వీరికి నెల్లూరన్న అంత గౌరవం. అందుకే రాయలసీమతోగూడా మనము గాన చీలికమీ మనమే నాయకుల మౌతాము.

◆ ◆ ◆

గలభాకు పురాణాలు చెప్పాలంటే కాంగ్రెసు మీటింగులనే చూపాలి. అధ్యక్షుని మాట పాటింపు లేదు. ఒకేపాటి పడికిలేవడం, ఇదిగాక కూర్చున్నవారు సభలో సంగతులు గమనించకుండా లోకాభిరామాయణం చేస్తూ పెద్ద పెద్దగా అరవటం, చాలా విచారకరం. ప్రభుత్వానికి ప్రతి పక్షుని డాక్టరు పట్టాభి విర్రవీగుతూ చెప్పినే ఇదేనా? ఇదేనా ఆచరింపవలసిన కార్యనిర్వాహక విధానం. చెరుకువాడ కృష్ణాపత్రికలో వ్రాసినటు సభ్యులు మధ్య మాట్లాడకుండా, లేవకుండా, అణచిపెట్టి సభను, సాగించేదానికి ఒకయంత్రాన్ని నిర్మించి వుపయోగిస్తేనేతప్ప కాంగ్రెసుసభలు దానికితగిన గౌరవంతో నడపబడ జాలవు.

◆ ◆ ◆

మరలా కడప సుబ్రహ్మణ్యంగారు ఎన్నికలు రద్దుకావలెనని తీర్మానం లేవటం వారి వుత్సాహశక్తికి తార్కాణం. ఎటులైన నవ జవానుడుగదా? పాపం! ఏ. వి. ని. సి. కె. రెడ్డిగారి బదులు యీ పేరు పేర్కొనేదానికి విశాఖపట్నంలో ఎవరైనా వుండివుంటే వీరి కింత ఆయాసం కలిగి వుండదు. వృథాగా ప్రభుత్వపోస్టు ఆదాయానికి ఒక రూపాయ నంబా యిచ్చివుండరు. మానవులు చాలా భిన్న ప్రవృత్తులుగలవారు గదా! అందులో ఇదొక మచ్చు.

◆ ◆ ◆

కారణం లేకుండా బ్రాహ్మణ ద్వేషం పుట్టిన మా స్నేహితుడు రాఘవ చంద్రయ్య ఒకడు అబ్బా! అన్య ద్వేషం బ్రాహ్మణ ద్వేషం పుట్టవలెనా? కాదు. అందువల్లనే మతి చెడ్డది; చౌదరి సన్యాసి శాస్త్రి అయినాడు, అయితే ఒక విశేషం రాఘవ చంద్రయ్య అంతా 'సిన్‌సియరు' తన్ను పరిహసిస్తూ సభలో కోలాహలం జరిగినా బండమీద వానగురిసినట్లు లోణకకుండా, తన పని మాత్రం చేసుకోవటం యీయనలో చాలా గొప్పగుణం. ఇది రోజులు గడచేకొలది మంచి వస్తువుగా పరిణమిస్తుందేమో చూడాల.

◆ ◆ ◆

ఇక చాలా దినాలకుగా మంచి బహిరంగ సభల చూచినాం. మొదటి రోజు బులుసు రామజోగరావుదే మజా. ఆయన వుపన్యాసం, వ్యాయామ రంగం వదలి, కోర్టిల్ బహుమతి వచ్చే కవియై, శంకరుని మల్లినాథుని, వేంకటరాయ శాస్త్రిని మించిన వ్యాఖ్యాత అయినాడు. వీరేగాన ఒక చిన్న పుస్తకానికి వ్యాఖ్యానం వ్రాస్తే దశలక్ష కోటి గ్రంథం మించుతుంది.

వేదికపై ఎక్కగానే శాంతి పర్వంలోని ఒక కంద పద్యం చదివి రాజకీయ అర్థంచెప్పి విరమిస్తారంటే త్వరగా బయట పడినాం అనుకొన్నాం; కాని, ముక్కాలు గంట పట్టింది దీని వాఖ్యానానికి. ఇదేగాన ఒక వృత్తమో, లేక సీసమో అయివుంటే ఆ దినమంతా వ్యాఖ్యం కాక మరునటి దినానికి వాయిదా వేయవలసి వచ్చేది. ఇంతకూ శిష్యులు చేసికొన్న పూర్వ జన్మ సుకృతంవల్ల అది కందం అయి యుండి శ్యాండో గారి ప్రదర్శనం పూర్తి అయిపోయింది.

◆ ◆ ◆

రెండో నాటి వుపన్యాసాల ఫలితం కొంచెం కష్టంగా వుండింది. గడుసు తనంలో దిట్టను పట్టాభి వుపన్యాసానంతరం ఒకాయన ప్రశ్న వేశాడు. చాలా గడుసుతనంగా చెప్పి కూర్చుండబెట్టినాడు. ఇక విచారకరమైన సంగతి సంపూర్ణ పత్రికాధిపతులు మిల్లుగుడ్డ వ్యాప్తివలన కద్దరు చెడలేదా, అది కాంగ్రెసు చేసిన పొరపాటు గాదా, అని అడిగినాడు. మొదట పట్టాభి అవును, బుద్ధి లోపము, దానిని త్వరలో సవరిస్తాం అని అంటే ప్రశ్నకుడు తృప్తిపడక ఏమేమో అంటుంటే 'నీకున్న తెలివి తేటలు గాంధీ మొదలైనవారికి లేవా' అని దారుణంగా కొట్టాడు. వెనకటికి చెప్పలేదా శాస్త్రం, పూరి సిగను పీకి కొట్టిన కొట్టిందంట!

◆ ◆ ◆

ఆతిథ్య మిచ్చింది కల్లు గారట్టి భోజన ప్రియులగు బ్రాహ్మణులు చాలా తృప్తితో హైరెక్కిపోయినారు. మంచి మోపూరు, పెరుగు జాడిలో చెరుకువాడ "నెల్లూరు పేరు మార్చాం" అన్నాడు, అవును భోజనాలు బాగున్నవన్నారు పంక్తిలో పెద్దలు. చారు వుత్తరాది వారికే అందుబాటుగా [illegible] దరు భోజనాలలో దానిని స్వేచ్ఛగా చేసి—

# ఆంధ్ర జమీందారీ రైతు కార్య సంఘము.

నెల్లూరు సమావేశ వివరములు.

తే 23-8-31 ది నెల్లూరులో సమావేశమైన ఆంధ్ర జమీందారీ రైతు సంఘ కార్యవర్గ సమావేశము.

హాజరు.

1. నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
2. కటికనేని కళ్యాణరావుగారు.
3. చిట్టమూరు వెంకటసుబ్బారెడ్డిగారు
4. రెబ్బాప్రగడ మందేశ్వర శర్మగారు.
5. బద్దిపూడి వెంకటనారాయణరెడ్డిగారు.

ఈ సభకు బద్దిపూడి వెంకటనారాయణరెడ్డిగారిని అధ్యక్షునిగా యెన్నుకోబడినది.

తీర్మానములు:—

(1) ప్రతి జిల్లాలో యెస్టేటు ల్యాండు చట్ట సవరణమునుగూర్చి ప్రబోధించుటకున్నూ జమీందారీ రైతుల స్థితిని చక్కబర్చుటకై యేర్పాట్లు గావించుటకున్ను ప్రతి జిల్లాలోను జిల్లా జమీందారీ రైతు సభలను జరిపించవలెనని జిల్లా జమీందారీ సంఘములవారిని అభిమానులను రయితులను కోరడమైనది.

(2) ఆంధ్ర జమీందారీ రైతుల సంఘ సభ్యత్వము. ఫారంలోని సూత్రప్రకారమున్న నమోనాప్రకారమున్న ఆంధ్రదేశములోని జమీందారీలలో సభ్యులను చేర్పించుటకున్న సదరు సభ్యులే ప్రస్తుత జిల్లా రాష్ట్ర సంఘసభ్యులుగా నుండుటకున్ను తీర్మానించడమైనది. ప్రస్తుతమున్న సభ్యత్వ రుసుము రు 1-0-0 నుండి 0-2-0 లకు తగ్గించడమైనది. ఇట్టి సభ్యులే రాష్ట్రీయ మహాసభకు సభ్యులుగా నుందురు.

(3) నూతనంగా పునరుద్ధరింపబడిన "జమీందారీరైతు పత్రికను" యెల్లరు ప్రోత్సాహించి చందాదారులుగాను పోషకులుగాను నుండవలెనని కోరడమైనది.

(4) ఈ సంఘ కార్యవర్గ సభ్యులైన శ్రీ గజవిల్లి రామచంద్రరావు పంతులుగారి నిర్యాణమునకు సభవారు చింతిల్లుచు వారి ఆత్మకు పరమేశ్వరుడు శాంతి నొసగుగాక యని ఈ సభవారు పరమేశ్వరుని ప్రార్థించుచున్నారు.

(5) ప్రస్తుతము ప్రభుత్వమువారు శాసన సభలో ప్రవేశపెట్టనున్న E. L. A. సవరణ బిల్లు జమీందారీ రయితులకు కేవలము అసంతృప్తిని ఆశాభంగమును గల్గించునదని ఈ సభవారు అభిప్రాయపడుచు రయితు ప్రతినిధులను జమీందారు ప్రతినిధులను ముందుగా సంప్రతించి ప్రస్తుత రయితుల యిబ్బందులు, అక్రమములు తొలగించగల మరియొక బిల్లును తిరిగి ప్రభుత్వమువారు ప్రవేశపెట్టవలయుననియు ప్రస్తుత బిల్లును రద్దుచేయవలయుననియు ఈ సభవారు ప్రభుత్వము వారిని కోరుచున్నారు.

(6) ఈ కార్య సంఘమునకు శ్రీయుతులు కటికనేని వెంకట్రామారావుగారు బత్తిన పెరుమాళ్ల నాయుడుగారు ప్రొఫెసర్ రంగాగారిని సభ్యులుగా చేర్చడమైనది.

(సం.) బద్దెపూడి వెంకటనారాయణరెడ్డి
అధ్యక్షుడు.

---

## జమీందారీ రైతుల ఆర్థిక విచారణ సంఘములు.

## రంగనాయకుల సంఘ సమావేశము.

(మా స్వంత విలేఖరి.)

(గత సంచిక శేషము.)

చెరువులు.

చెరువులన్నియూ చాలా చెడియున్నవి. ప్రతి చెరువుకు పూర్తి రిపేరులు గావలసియున్నవి. తూములుగాని, కలుజులుగాని ఒక్కటియూ పనిజేయుట లేదు. ఇక కట్టలు పలుచోట్ల గండ్లుపడి యున్నవి. కొన్ని చోట్ల నీటిని ఆపగలిగిన శక్తియే లేకుండా యున్నవి. ఎన్ని యేండ్లనాడో వేసినమట్టి కొట్టుకొనిపోయి, వెల్లువల దెబ్బలకు, వానపెల్లకు, గాలి తోపులకు ప్రతి దినమును కరగిపోవుచు చెరువు కట్టలు గనిమల వలె నిలచియున్నవి. మాటుమడుగు గ్రామ చెరువు చాలా గొప్ప చెరువులలో ఒకటి. దీనిస్థితి బాగుండుచో యిప్పటి ఆయకట్టుకు మూడింతలు ఎక్కువ భూమిని సాగుచేయించగలదు. కాని దానిస్థితి హీనముగనున్నది. కట్ట ప్రతి అడుగున రిపేరు గావలసి యున్నది. అందుచే యిప్పటి కొద్ది మాగాణికే నీరు చాలకుండా యున్నది. గత 20 ఏండ్లుగా యీ చెరువు సంగతియే ఎవరుగాని యోచించి యుండమిచే యీ చెరువులు యిప్పటికైనను రిపేరు కాగలవను ఆశ రైతులకు కలుగుటయే లేదు.

ఎస్టేటు ల్యాండు ఆక్టు చెరువుల రిపేరులు మొదలగు అభివృద్ధి విషయములందు అధికారముతో అడుగ గలిగిన హక్కు రైతుకు ఒసంగినను ఆచరణయందు మాత్రమిది పనికిమాలిన గీతమై యున్నది. కలెక్టరుద్వారా యీ హక్కుకు రైతు సంఘము ప్రయత్నించిన దనుకొందాము, అప్పుడు రైతు సంస్థానముయొక్క విరాగద్వేషములకు గురియగుచున్నాడు. ఇట్టి రైతుల సమూలముగ నాశనము చేయుటకు కని విని యెరుగని మార్గాల ఎస్టేటు అవలంబించుచున్నది. జరిగిన యీ సంగతిని పరికింపుడు. అత్తివరంలో రైతులు హెచ్చింపబడిన నీటితీరవ రేటు, కంచలపుల వరులను కట్టక పరిష్కారమునకు కోర్టుకు ఎక్కుటచే అత్తివరం గ్రామ చెరువులు మంచివి రెంటికి గల వరవలను సంస్థానము ఆపి, ఆ వరవలనే మరియొక గ్రామ చెరువుకు మళ్లించిరి. దీనిచే అత్తివరం చెరువు ఒకటి ఎందుకూ పనికిరాకుండా చెడిపోయినది. మరియొకటి హెచ్చుతక్కువ యిట్లే అయినది. దీని కట్ట ఏడుచోట్ల తెగియున్నది. చెరువు తొట్టి అంతా పూడిపోయి యున్నది.

శిస్తు బాకీలు.

కమిటీవారు వీక్షించిన ప్రతిగ్రామము నందును విశేషముగ శిస్తు బాకీలు నిలిచి యున్నవి. లెక్కలకు మీరిన డిక్రీలు రైతుల తలలపై వ్రాలియున్నవి. మాటుమడుగు గ్రామం ఒక్కదానిలో మాత్రమే 50 మంది రైతుల డిక్రీలతో ఏడిపించుచున్నారు. చాల వరకు భూములను వేలాముకు తెప్పించి నగిరే కొనుచున్నది. అలిమిలి గ్రామంలోనే 150 యకరాలు

...స్థానమునకు కలసిపోయినట్లు పూర్తిగా రైతును తరిమివేస్తారేమో అని భయపడుచున్నారు. దీనికి తోడు నిల్వ శిస్తులను, కోర్టు ఖర్చులు వడ్డీలతో కూడా కలిపి ఏదో ఒక విధమున రాబట్టుకొనగలరు. యాచవరంలో ఒక పంచమును బాకీలకుగా అరెస్టు చేసియున్నారు. ఇది అందరికీ తప్పదేమో అని భీతి నొందుచున్నారు. మాటుమడుగులో ఒక రెడ్డి సంస్థానమునకు రు 150 లు బాకీ వుండినాడు. సమను జారీ కాలేదు. దనిపించను కోర్టు ఏజంటుకు ఏవో మాటలు వేసి రూపాయల వంతున లంచమివ్వవలసి వచ్చినది.

జమీందారు పెట్టు బాధలు.

రైతులందరూ అవిధేయులు, విధేయులు అని రెండు తెగలుగా విభాగింపబడియున్నారు. అవిధేయులు, కని విని ఎరుగని వింత కేసులలో బాధింపబడుచున్నారు. ఏ రైతుగాని, రెమిషను గోరినా, శిస్తు తగ్గించమన్నా, చెరువుకు రిపేరులు చేయించమనినా, పులవరుల హెచ్చించుటకు సమ్మతించకపోయినా ఆ రైతుమీద ఇక వందల తరబడి కేసులు సృష్టింపబడుచున్నవి. ఈ కారణముల చేతనే వుత్తేటి నారాయణరెడ్డిగారు, స్వంతముగాగాని, అన్యవిధములలోగాని పది పెద్ద కేసులలో ఇరికింపబడినారు. ఇవి పాపం రెడ్డిగారిని చిప్పిచేసి వేసినవి. సంస్థానము పెట్టు యీ బాధలే రైతుల నైతికముగా పతితుల చేసినట్లు కాన్పించుచున్నది. అందుచేతనే తమ పరస్పర వ్యవహారములందు విశ్వాసహీనులుగను, అవినీతిపరులుగను, ప్రవర్తించుచున్నారు. ఇది చాల శోచనీయాంశము.

## మద్రాసు రాజధానిలోని ఎస్టేట్ల సవరణ బిల్లు.

(వెన్నెలకంటి అప్పారావుగారు.)

జూలై తే 28 ది ప్రచురింపబడిన ఎస్టేట్ల సవరణ బిల్లులో గమనింపదగిన విషయములున్నవా లేవా అని ప్రథమమున విచారించి, దానిలో ఉపయోగకరములైన విషయములు కొన్ని ఏవియు నుండునేని వానికి ప్రాముఖ్యమిచ్చుట అత్యావశ్యము. మన రాజధానిలో గర్భ ఖండ్రికలని చెప్పబడు చిన్న ఇనాం గ్రామములేకాక వేల ఎకరముల విస్తీర్ణము కల పెద్ద శ్రోత్రియములు కూడ గలవు.

శ్రోత్రియముల బాధలు.

ఈ శ్రోత్రియములలో రైతులకు జరాయితీ హక్కు లేదని శ్రోత్రియందార్లును, కలదని రైతులును ఈ రోజు వరకు వివాదపడుచున్నారు. ఈ వివాద ఫలితముగ శ్రోత్రియం గ్రామములలో దొమ్మీలు, కొట్లాటలు, గృహదహనములు, ఘాతలు, ఖూనీలు జరుగుచు రైతులకుగాని శ్రోత్రియందారులకుగాని శాంతము లేకున్నది. న్యాయస్థానములలో వీనిని గురించి ఒకే విధమైన తీర్పులు లేవు. ఈ శ్రోత్రియముల కేసులు హైకోర్టువరకే కాక ప్రివీ కౌన్సిలుకు కూడ బోవుచున్నవి. ఈ తగాదాల వలన రైతులు దివాలా ఎత్తుచున్నారు; శ్రోత్రియందార్లుకూడ నష్టపడుచున్నారు. ఎన్ని తీర్పులు చెప్పబడుచున్నను, ఒక దాని విషయములు రెండవదానికి సరిపోవను మొదలగు కారణములు చూపించి, వాని విషయమైన "లా" ఇదియని ఇంతవరకు న్యాయస్థానములు నిరూపింపవయ్యె. ఈ శ్రోత్రియములలోని రైతులు పడు బాధలు వర్ణనాతీతములు. అవి వర్ణించుటకన్న పాఠకమహాశయులను ఆ కష్టములను ఊహించుటకు వేడి, సవరణ బిల్లు ఈ ముఖ్యవిషయమునుగూర్చి ఎట్లు పరిష్కరించినదియు విచారింతము. శ్రోత్రియము గ్రామముల చిక్కులు ఎస్టేట్లల్యాండు అక్టు సవరణ వలన మాత్రమె నివారణ కాగలవని ప్రజ భావించి, దీనిని గూర్చి ఆందోళన సదా జరుపుచున్నారు. అయినను ఇంతవరకు అక్టును సవరించినవారు లేరు. ప్రస్తుతపు బిల్లులోని 2 వ సెక్షనులోని 2 (డి) సబు క్లాజు పూర్ణముగ మార్పబడి ప్రతి శ్రోత్రియము గ్రామమును "ఎస్టేటు" అని చెప్పబడుటకు వీలగునట్లు మార్చబడినది. ఇంతవరకును శ్రోత్రియందార్లు శిస్తు వసూలుకుగాను సివిల్ కోర్టులలో దావా తెత్తురు; వెంటనే రైతులు శిస్తు దావాలు సివిల్ కోర్టులలో తేగూడదనియు, రివిన్యూ కోర్టులలోనే దావాలు జరుగవలసినదనియు అన్సరు పెట్టెదరు. దానిమీద ముఖ్య సారాంశములలో ప్రస్తావన గ్రామము ఎస్టేటు అగునా కాదా యను నది విచారింపబడి సాధారణముగా ఎస్టేటు కాదని తీర్మానింపబడి విచారణ ప్రారంభింపబడును.

గొప్ప మార్పు.

ఇకమీద మాత్రము అనగా క్రొత్త బిల్లు అక్టు అగునేని, ఈ చిక్కు తటస్థింపనేరదు. దావా భూములకు సంబంధించిన గ్రామము ఎస్టేటు అని ఋజువు చేయు భారము రైతుపై నుండదు. అనగా కోర్టులు శ్రోత్రియము గ్రామములలో గూడ రైతుకు జరాయితీ హక్కు కలదని భావించి విచారణ ప్రారంభించును. ఇంతటి విషయము మహత్తరమైనదని ప్రతివారును ఒప్పుకొనక తప్పదు. ఈ కారణమున బిల్లును బూర్ణముగ నిరాకరించుటకు నేను సమ్మతించను. ఈ మార్పు తరువాత జమీందారు ఏ విధముగ శిస్తులు వసూలు చేసికొనునో అదే విధముగ శ్రోత్రియముదారుకూడ రైతుల యొద్దనుండి రొఖ శిస్తు మాత్రమే వసూలు చేసికొనగలడు. భూములను ఒక రైతువద్దనుండి ఇంకొక రైతుకు మార్పుటకుగాని, భూమి నివిడిచిపొమ్మని రైతును బలవంతపెట్టుటకుగాని శ్రోత్రియముదారునకు హక్కుండదు. ఈ మార్పు వలన శ్రోత్రియందారులకు జాల లాభమేకాని నష్టము లేదని నే ఘంటాపథముగ చెప్పగలను.

పై సెక్షనుతో చేర్చి చదువవలసిన సెక్షను మఱియొకటి కలదు. ప్రస్తుతపు అక్టులో 3 వ సెక్షను 10 వ క్లాజుగాను క్రొత్త బిల్లులో 2 వ సెక్షను 7 వ క్లాజు చేర్చబడి యున్నవి. ఈ సెక్షను ప్రకారము శ్రోత్రియములో శ్రోత్రియముదారు స్వంత సేద్యమునకుగాను భూములను సంపాదించుకొనుటకు వసతులు కల్పింపబడి యున్నవి. పండ్రెండు సంవత్సరములు ఏ భూమినైనను శ్రోత్రియందారు స్వంత సేద్యము క్రింద నుంచుకొనునేని ఆ భూమియందు రైతుకు హక్కు సంక్రమింప నేరదు.

రైతుకు బానిసత్వ విముక్తి.

పై మార్పు వలన శ్రోత్రియము గ్రామములోని రైతులు బానిసత్వములో నుండి విముక్తులగుదురు. తమ తాతలు ముత్తాతలు సంపాదించిన భూములయందు ఇకమీదనైనను తాము తమ బిడ్డలును పూర్ణ హక్కులతో అనుభవించగలమని వారు భావించగలరు. సర్కారు గ్రామములలో రైతు నిర్విచారముగ కలిమో, అంబలియో త్రాగి జీవించుచుండ శ్రోత్రియము గ్రామములలోని రైతు సదా విచార సాగరమందు మునిగి యున్నాడు. అట్టి వానిని తప్పింపజేయుట ప్రతివాని

(కొరవకు 6 వ పుట మొదటి కాలము కడపట చూడుము.)

## కావలెను.

నెల్లూరు కస్తూరీదేవి విద్యాలయమునకు ముప్పది యేండ్లకు మించిన, సంస్కృతమున ఇంగ్లీషునందు మంచి పరిజ్ఞానమును గలిగిన వారు ప్రధానోపాధ్యాయురాలుగా కావలెను. వేతనము నెలకు 30. వారు శాలను నడుపవలసిన అనాథ వసతిగృహమును చూడవలయును.

దరఖాస్తుల క్రిందివిలాసమునకు పంపుడు.

పొణకా కనకమ్మ,
వ్యవస్థాపకురాలు.

---

## జమీందారీ రైతు

1931 ఆగస్టు నెల తే 29 ది.

శ ని వా ర ము.

---

## మునల్లపండుగ ప్రారంభ మైనది.

మునల్లపండుగ ముంచుకేము. వెంకటగిరి జమీందారీ రైతులకు వర్షబుతువునందే ప్రారంభమైనది. రైతులు తమ్ము తాము రక్షించుకొనను కొంప గోడను నిలువబెట్టుకొనుటకు అపూర్వోత్సాహముతో జాగరణమును బొంది కొంతపని జేయ సంకల్పించుకొనగనే సంస్థానమునకు గుహలో నిద్రించు మృగరాజును మీసములు పెరికి నిద్రాభంగము గలిగించి నట్లైనది. ఆత్మబలిదాన పూర్ణమై ఆస్తి సర్వస్వ నిర్మూలన హేతువై ముందు రాజాగారి అధ్వర్యమున సాగింపబడనున్న మహాయజ్ఞము రైతుకు జయలక్ష్మీ ప్రాప్తితో విరాజిల్లు నవోదిత ఉషస్సుగా నున్నది. ఒకపిడికెడు లేనిది సత్యము బయట బడదు. మథించనిది వెన్న మనకు ప్రాప్తించదు. పైన త్యాగోద్దీపితముగానిది రైతు రక్తారుణముగానిది లభించిన విజయము నేటికూడ విలువ తక్కువయే అగును. యజ్ఞ దారుణ ఫలమును చవిజూచుటకే సంసిద్ధులైన రైతులకు సంస్థానమువారి నూతన యత్నములు భయావహములు కానేరవు. రైతుకు విజయము దైవనిర్దిష్టము. ఇక అవభృథస్నాన మెప్పుడనునదే ప్రశ్న.

రంగనాయకులు కమిటీవారి యెదుట వొసంగిన వాఙ్మూలముల కాదనిపించుటకు వెంకటగిరిలో తీవ్ర ప్రయత్నములు జరుగుచున్నట్లు మా కొక విలేఖరి యిట్లు వ్రాయుచున్నారు.

"తే 24 ది నుంచి... యింటిలో ఏదివిచారము లేక సభలు జరుపుచూ యున్నాము. రైతుల పిలిపించి తాము ప్రొఫెసర్ రంగాగారి యెదుట యే స్టేటుమెంటును యివ్వలేదనియు, వారు వ్రాసుకొనినది తమకు తెలియదనియు, రాజాగారి పాలనము సుఖముగా యున్నదని కొన్ని ప్రతుల వ్రాయించి దస్కతులు పెట్టమని బలవంతపెట్టుచున్నట్లు తెలియుచున్నది. అట్లు చేయనివారి డిక్రీల అమలు జరిపెదమనియు పశువుల కంచెలలోనికి రానియ్యమనియు బెదరించుచున్నారట. ఇంతవరకు యే రైతుగాని దస్కతు పెట్టలేదు. సంస్థాన ఉద్యోగుల సకలశేల పరివారమును పంపుచున్నారు."

ధైర్యముగ మాటమీద నిలచిన రైతుల మేము హృదయపూర్వకముగా అభినందించుచున్నాము. ఇందులో క్రొత్త బెదరింపేదియు లేదు. కల్పింపబడిన ఆశలు, కావింపబడిన వాగ్దానములు, పాలింపబడుట యెరుగరు రైతు బిడ్డలు. ఇక సంస్థానమునకు విధేయులై యుండి అనుభవించు దుర్భర స్థితి కర్మభూమియందు జన్మించితిరి గనుక నోటి గీతయని పెదవుల కదలింపక అనుభవించి 'మీరు మనుష్యులు కారు' అనిన "తథాస్తు" అని నరకము ననుభవించుచున్న సద్వర్తనుడగు రైతు (సంస్థానమువారి అభిప్రాయము)కు మాత్రము డిక్రీలు జబర్దస్తులు జులుములు తప్పినవా? లేనిచో యీ లంకె బిందెల ఆశయేల? ఇక ప్రారంభించిన సత్యసమరమున పూర్ణ విశ్వాసములతో ప్రవేశించి కృతకృత్యులగుట రైతుల కనీసధర్మము.

స్వల్పవిషయములకుగూడ ప్రతిదేశము ప్రతిజాతి అఖండత్యాగముల జేసియున్నది. సంయుక్త రాష్ట్రములయందు మనతోడి కిసానులు జమీందారులచే అనుభవించు యాతనల పరికించిన నున రైతు సోదరులకు కొంతపూరట. వారు పడుహింసలు మచ్చుకకొన్ని వేరొకచో ప్రకటించియున్నాము. నిరంకుశతను గర్హించుచు ప్రజాభిప్రాయము సర్వతో ముఖముగా వ్యాపించుచున్న యీ దినాలలో మనకు కొంత సహాయము లభించినట్లు. యిట్టి పూరటలేవియు లేకయే రైతులు తమ కష్టములు నివారించుకొనుటకు తీవ్రప్రయత్నముల గావింపవలసియున్నవి.

సెప్టంబరు మొదటివారమున వెంకటగిరిలో జరుగనున్న సభల నిరోధించుటకు ప్రభువులు గట్టి ప్రయత్నములు చేయుచున్నట్లు మరియొక విలేఖరి మూలమున మాకు తెలియుచున్నది. లేఖయందిట్లున్నది.

"ఈ నెల 24 తేదీన వెంకటగిరి మహారాజా గారి నగరిలో రెవెన్యూ ఉద్యోగస్థులనందరిని సమావేశపరచిరి. శ్రీ కుమార రాజాగారు కూడా ఆసభ నలంకరించినట్లు తెలియుచున్నది. సంస్థానము రైతులు యెవ్వరుగాని రాబోవు వెంకటగిరి సభలకు హాజరుకాకుండునట్లు ప్రచారము చేయవలసినదిగా దివానుగారు తహశీల్దార్లకు కఠినముగా ఉత్తర్వులు చేసిరట! శ్రీకుమార రాజాగారు దివానుగారు యీ విషయమై చాలా పట్టుదలతో నున్నారట."

అవును! తమ పట్టణముననే తాము పెంచిన వృక్షచ్ఛాయల క్రిందనే యీ చిచ్చు పుట్టుట వారెట్లు సహించగలరు. అందులో సుభాషచంద్రబోసు సభలు ప్రారంభించుట! నగరివారు ముందు జాగ్రత్త పడుట, ప్రశంసనీయము. మొదటనే యిద్దరు రెడ్డి ప్రముఖులను పంపి సభను నాయుడుపేటకు మార్పించ యత్నించి విఫలయత్నులైరి. యిక వీరు చేయదగినది రైతులను సభకు రానీయకుండుటయె. రాదలచుకొన్న వారు యీ తాటియాకుల శబ్దములకు వెరుగ త్రిపోజాలరు. సభకు రాని రైతులు ముందు కార్యమును యేమి సాగింపగలరు? వీరిని నమ్ముకొని రైతు సంఘము ఆందోళనము లెట్లు జరుపగలదు? ఈపరీక్ష అటు సంస్థాన ప్రతిభనుగాని యిటు రైతు సంఘ ప్రతిష్టనుగాని హెచ్చించగలదు. దైవ ఆశీర్వాదముతో ప్రారంభింపబడిన జన్మహక్కులకైన యీ ప్రయత్నమునకు కష్టము లావల జయము చేకూరక తప్పదు. యింతకు యీ వృథా ప్రయత్నముల కుమార రాజాగారి లండను యాత్రను భగ్నము గావించునేమొ!

## మహాత్ముడు లండను పోవును.

విచారణ సంఘమునకు ప్రభుత్వము సమ్మతించినది.

సిమ్లాయందు యీ మారు మహాత్ముని వైస్రాయి సంభాషణలు చాల తృప్తికరముగ త్వరగా ముగిసినవి. ఢిల్లీ ఒడంబడిక భగ్నతనుగూర్చి ఒక్క బార్డోలి విషయమున మాత్రము విచారణ సలుపుటకు ప్రభుత్వ మియ్యకొనినది. ప్రభుత్వ ప్రకటనను కాంగ్రెసు కమిటీవారు చర్చించుచున్నారు. గాంధిజీ తే 29 ది లండనకు బయలుదేర గలరు. మీరాభాయి గాంధిజీ సామానులతో బొంబాయి చేరినది. మాలవియా, సరోజినీ, పట్టాభి గారలు స్టీమరు టిక్కెట్లు కొన్నారు. ఇంగ్లండులో నూతన ప్రభుత్వమున రౌండుటేబిల్ సభయందు ఏమీ మార్పుండదని భావించుచున్నారు.

# వెంకటగిరి సభలు.

## సెప్టంబరు, తే 8, 9 దులలో జరుగును.

## జమీందారీ రైతులసభలు

### ఆంధ్రరాష్ట్రీయ జమీందారీ రైతులమహాసభ.

ప్రారంభోత్సవము:-బాబు సుభాష్ చంద్రబోసుగారు, (కలకత్తా)

అధ్యక్షులు:-ప్రొఫెసర్ గోగినేని రంగనాయకులుగారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు:-బత్తిన పెరుమాళ్లనాయుడుగారు.

### నెల్లూరుజిల్లా జమీందారీ రైతుమహాసభ.

అధ్యక్షులు:-విశ్వనాథదాసు మహాశయోగారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు:-బద్దిపూడి వేంకటనారాయణ రెడ్డిగారు.

### యువజనసభ.

జాతీయపతాక వందనోత్సవము.

శ్రీయుత దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు.

యువజన మహాసభ.

అధ్యక్షులు:-బాసు సుభాష్ చంద్రబోస్‌గారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు:-కటికనేని వేంకటరామారావుగారు.

వెంకటగిరి టవున్.
24--8--31.

కటికనేని కల్యాణరావు,
ఆహ్వానసంఘ కార్యదర్శి.

# వార్తా వాహిని.

### అసెంబ్లీలో గోవిందు రెడ్డిగారి తీర్మానము:-

అసెంబ్లి సభ్యులు పాణకా గోవిందరెడ్డి గారు యీ క్రింద తీర్మానముల నుపపాదించెదనని నోటీసు నొసంగియున్నారు.

1. కనడా మున్నగు దేశములందలి గవర్నరు జనరల్‌కు సమానమగు అధికార బాధ్యతలు మాత్రమే ఇండియా దేశపు గవర్నరు జనరల్ కలిగి యుండునట్లు భావి రాజ్యాంగ విధానము నిర్ణయింపబడని చో దానిని ప్రజలు అంగీకరింపజాలరని యీ అసెంబ్లీ అభిప్రాయపడుచున్నది. మరియు యీ విధమున అర్డినెంసుల చేయు నిరంకుశాధికారమును గవర్నరు జనరల్‌కు తొలగించి, ఇండియా ప్రభుత్వమును ...ద్ర రాష్ట్రీయ శాసన సభల సంపూర్ణ బాధ్యత ...కంచవలయును.

2. ఇతర దేశముల బియ్యము మన దేశమునకు దిగుమతి కాబడి రైతు ఆర్థిక స్థితిని చెడగొట్టుచున్నది గావున అట్టి విదేశ బియ్యపు దిగుమతిని నిషేధించుచు ఒక శాసనమును యీ సభవారు గావింపవలయును.

### వరదలకు 2,000,000 మంది చనిపోవుట:-

చైనాయందు హ్యాంకౌ, హూపే రాష్ట్రములలో దారుణమైన వెల్లువలు సంభవించినవి. 50 వేల చదరపు మైళ్లు నీళ్లలో మునిగి లక్షలకొలదిని నిరాశ్రయులజేసి 2,000,000 ని చంపినది. యూచాంగ్ నగరమున దినమునకు 1000 మంది చనిపోవుచు కుక్కలవలె నదిలో యీడ్చివేయుచున్నారు.

### కస్తూరి దేవి విద్యాలయమునకు భూరి విరాళము.

విద్యాధికులు, ధనికులు, సుప్రదాన పరతంత్రులను ఒకరు నెల్లూరు కస్తూరి దేవి విద్యాలయమునకు ప్రధానోపాధ్యాయునికిగా నెలకు రు 30 ల చొప్పున శాశ్వతముగా ఒసంగుచుండునట్లు వాగ్దానము చేసిరి. ఇచ్చట బీద విద్యార్థినులకు పుస్తకములు మొదలగునవి వుచితముగా ఒసంగబడును.

### నూతన బ్రిటిషు మంత్రి వర్గము
### లేబరు పతనము.

దేశము నందేర్పడిన ఆర్థిక చిక్కుల పరిచేయుటకుగా లేబరు పక్ష నాయకుడు రాంసేమాక్డొనాల్డు ప్రధాని తనపక్షము వారిని తిరస్కరించి కన్సర్వేటివు లిబరలు పక్షము వారితో చేతులు కలిపిరి.

అందుచే లేబరు పక్షమువారు హెండరుసను నాయకత్వముక్రింద మాక్డొనాల్డు తీవ్ర ప్రతిఘటనగా ఏర్పడిరి. స్నోడను, థామస్ మరి సుమారు 30 మంది మాత్రమే మాక్డొనాల్డును అనుసరించు చున్నారు.

అందువలన మాక్డొనాల్డు నలుగురు కార్మికుల నలుగురు కన్సర్వేటివుల, కలుపుకొని చరిత్రలోకెల్ల చిన్నదైన క్యాబినెట్టుతో జాతీయ ప్రభుత్వము నేర్పరచిరి.

మాక్డొనాల్డు యికమీదట లేబరు నాయకులుగా నుండరు.

ఎన్నికలు జనవరిలో జరుగుననియు, అటు తర్వాత వీరు రాజకీయ రంగమునుండి విరమించెదరనియు వదంతులు ప్రబలి యున్నవి. వీరు తను చేసిన పనిని సమర్థించుకొనుచుండ లేబరు పక్షము వారు విశ్వాసఘాతకుడని దూషించుచున్నారు.

మంత్రివర్గము:—ప్రధానామాత్యుడు రాంసే మాక్డొనాల్డు; లార్డు ఆఫ్ ప్రివిసీలు పార్లమెంటు సభా నాయకుడు స్టాన్లీబాల్డువిను; దేశీయమంత్రి సర్ హెర్బర్టుశామ్యూల్సు; కోశాధిపతి; ఫిలిప్‌స్నోడన్; లార్డుఛాన్సలరు; శ్యాంకె ప్రభువు, విదేశాంగమంత్రి రీడింగుప్రభువు, డొమినియను మంత్రి, జె. హెచ్. థామసు; ఆరోగ్య మంత్రి నెవిల్లి చేంబర్లేను; వాణిజ్య మంత్రి సర్ ఫిలిప్‌కనులిప్స్టిర్; వ్యవసాయమంత్రి సర్. జాన్‌గిల్మోరు; ఇండియా మంత్రి, కన్సర్వేటివు సర్ శామ్యూలుహోరు.

( 6 వ పుట శేషము. )

కొట్టములు నిర్మించి అందు పశువులను కట్టివేసికొని మేపగలిగినంత శక్తివంతులు గారు. విధిలేక వారు తమ పశు ధనమును పొలిమేర వెంబడి యితరచోట్లకు త్రోలి వేయుచున్నారు. కలెక్టరు దొరవారు కలుగచేసికొని ఈవుత్తరువును రద్దుపరింప ప్రభుత్వమును ప్రార్థింపుచున్నారు.

రసధాన (తప్పుఘరాయ) జమీందారు గ్రామస్థుల ఎదుట వివడి ఎట్టితో హింసపరచి వారికి తన వలన కలుగు అనిర్వచనీయ బాధలను దాచి సర్కారు అధికారులకు మతే ఏమేమో తమకనుకూలముగ చెప్పుకొనుచు రైతుల నింకను బాధించ పోలీసు వారి సాయముకై ప్రయత్నించుచున్నట్లున్నది. గో జిల్లాధికారి ధ్యాన మేమాత్రము ఇటు మళ్ళలేదు.

రాయబరేలీలో జులుం. (అక్రమ నిర్బంధము) అధికముగా నున్నవి.

—హిందీపత్రిక ప్రతాపనుండి.

(ఇట్టి దారుణములను సంయుక్తరాష్ట్రములో జమీందారులవలన ప్రతిరైతు అనుభవించుచున్నారు. జవాహర్‌లాల్ నెహ్రూగారు రైతు పక్షము వహించి పోరుచున్నారు. ప్రభుత్వము ఢిల్లీ ఒడంబడికకు భిన్నముగ జమీందారుకు సహాయముచేసి రైతును బాధించుచున్నదని జవహర్‌లాల్ గారి వాదము. ఈ విషయము వైస్రాయితోగూడ మాట్లాడిరి. పరిస్థితులు చాల విషమించియున్నవి.

సం. జ. రైతు.)

# ఆంధ్ర రాష్ట్రీయ కాంగ్రెసు సంఘము.

నెల్లూరు సమావేశము.

చాల యేండ్లకుగా ఆంధ్ర రాష్ట్రీయ కాంగ్రెసు సంఘ సమావేశము నెల్లూరునందు జరిగినది. ఆంధ్రనాయకులు చాలమంది విచ్చేసిరి. అతిథులకు భోజనాది వసతులు బాగుగ చేయబడినవి. తే 22 దియే బెజవాడ గోపాలరెడ్డి ప్రభృతులు 10 కారులతో స్టేషనుకు పోయి స్వాగత మొసంగి విడిదియగు వేంకటగిరి రాజాగారి కళాశాలకు గొనిపోయిరి. ఆనాడు కార్య నిర్వాహక వర్గము సమావేశమైనది.

తే 23 వి ఇంకను పలువురు నాయకులు వచ్చిరి. కాశీనాథుని నాగేశ్వరరావు, డాక్టరు పట్టాభి, ప్రకాశం, గంపలగూడెం కుమారరాజా, కాళేశ్వరరావు, దండు నారాయణరాజు, వి. యల్. శాస్త్రి గద్దె రంగయ్య నాయుడు, చెరుకువాడ నరసింహం, రంగనాయకులు, బాపినీడు, దువ్వూరు సుబ్బమ్మ, చుక్కమ్మ మొదలగు ప్రముఖులు విచ్చేసిరి. చర్చింపదగినవి ప్రధాన విషయములు గానందున సభ్యులు విశేషముగా రాలేదు. నెల్లూరులో జరిగిన సభకు నెల్లూరువారే రాకపోవుట శోచనీయము. మొత్తము 30 మందికిగా 14 మంది కూడ రాలేదు.

రాష్ట్రీయ కాంగ్రెసు సంఘము.

రాష్ట్రీయ కాంగ్రెసు సంఘము గంపలగూడెం రాజాగారి అధ్యక్షతక్రింద తే 23 ది మధ్యాహ్నం సమావేశమైనది. రాత్రి 8 ఘంటలకు చర్చ పూర్తి అయి సభముగించబడినది. మొదట కాంగ్రెసు ఆదేశానుసారముగ దౌర్జన్యమును నిరసించుచు, దీనిని సమయించుటకు కాంగ్రెసు ప్రత్యేక ప్రచారము గావింపవలయునని తీర్మానింపబడినది. బ్రాహ్మణద్వేషం పిచ్చిగా మారియున్న దుగ్గిరాల రాఘవచంద్రయ్య చౌదరి (యిప్పుడు అయినను సచ్ఛాస్త్రి అనవలయును) గారు బ్రాహ్మణ బాలికల యితరులు వివాహమాడుటకు శాస్త్రరీత్యా హక్కు వుండవలయునను తీర్మానమును కొనిరాగా, కొంత హేళనము మధ్య తీర్మానము నిరాకరింపబడినది. నాయకులు ఆ రాత్రియే గోపాలరెడ్డి, శేబాల పట్టాభిరామరెడ్డిగారల ఆతిథ్యమునకు సంతృప్తులై వెడలిపోయిరి.

పట్టాభిగారి సంచారము.

డాక్టరు పట్టాభిసీతారామయ్య, చెరుకువాడ నరసింహంగారలు జిల్లాలో, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, వూటుకూరు, కావలి, కందుకూరు, కనిగిరి మొదలగు చోట్ల బెజవాడ గోపాలరెడ్డిగారితో గూడ ప్రచారమును గావించిరి.

బహిరంగ సభలు.

తే 22, 23 దులు పురమందిరమున గొప్ప బహిరంగ సభలు జరిగినవి. 6, 7 వేలమంది హాజరైరి. మొదటి నాడు వి. యల్. శాస్త్రి, రామజోగరావు, చెరుకువాడ నరసింహం గారలు వుపన్యసించిరి. విషయ బాహుళ్యము చేతను హాస్యరసము చేతను నరసింహంగారు సభకు తన్మయత గూర్చిరి. రెండవనాడు పొణకా కనకమ్మగారి అధ్యక్షత క్రింద సభ జరిగినది. దండు నారాయణ రాజు, పట్టాభి, దువ్వూరు సుబ్బమ్మ, భట్టిప్రోలు సూర్యప్రకాశరావు, చుక్కమ్మగారలు ఉపన్యసించిరి. రాజుగారు రిసెటల్‌మెంటును గూర్చి చెప్పిరి. పట్టాభిగారు చాలా విషయములను గూర్చి తన ప్రజ్ఞ దీపించునట్లు చెప్ప ప్రశ్నలకు జబాబు చెప్పిరి.

---

(3 వ పుట తరువాత.)

యొక్క విధియై యున్నది. ప్రస్తుత శాసన సభయందు కన్న భవిష్యత్ శాసన సభయందు విశాల భావోపేతులగు సభ్యులుందురనియు అందుచే ఈ బిల్లును ప్రస్తుతము ఆపివేయవలసినదనియు కొందఱు నుడువవచ్చును. నాకుఁ దెలిసి ఇప్పటికే అనేక జమీందారీయములలోని రైతులు వ్యవహారములచే మగ్గి నిర్వీర్యులై యున్నారు. కనుక ఈ విషయము ఎంత శీఘ్రముగ పరిష్కరింపఁబడిన దేశమునకంత మేలని నిస్సందియముగఁ జెప్పవలెను. ప్రజలు కృషి జేసి నిజస్థితులు శాసన సభ్యులకు నివేదింపఁగల్గుదురేని రైతుకు న్యాయము కలుగక పోదు.

---

# కాన్పూరు రైతుల దుర్దశ.

జమీందారుల నిరంకుశము.

మాళెఖివార్ (కాన్పూరు) రైతుల భూములకు చాలా హెచ్చు పన్నులు. షుమారు యకరమునకు 10 లేక 12 రూపాయల శిస్తు చెల్లించవలయును. పంటలు చెడిపోయినందున వరాసరి యకరమునకు 4 రూపాయల ఫలితములుకూడా రాలేదు. ఇట్టి స్థితియందు గూడ పూర్తి శిస్తుల నెట్లు చెల్లించగలరు? జమీందారులు తోసిపేసితిమనడ నామమాత్రమేయైయున్నది. అయినను జమీందారులకీ స్త్రీవసూలు చేయుటలో రైతుల ననేక సంకటములపాలు చేయుచున్నారు. రైతులను బలవంతముగా తమ నౌకరులచేతపట్టి తెప్పించి శిక్షింతురు. ఇంకనూ నగరికి గొంపోయి దినములు పర్యంతము అన్నపానములు లేక పడియుండ జేతురు. రైతు కష్టము లింకను ఎన్ని యేనిగలవు. దయతో సర్కారువారు రైతుకష్టములు పరికింతురుగాక!

ప్రతాపపురము రైతులస్థితి.

ప్రతాపపుర రైతుల కష్టముల ఇంతకుముందు నివేదించుకొనియుంటిమి. గత 13 తేది జూలై వారు వారి దుఃఖపూరిత స్థితులను వివరించుచు జిల్లాధికారికి దరఖాస్తును శిస్తుల తగ్గింపుకై పెట్టుకొనిరి. కాని వారి మొరలాలించుట కానము. పైగా అతి బాధలవలన శిథిలమైన పంటలన్నియు నాశనమైనవి. యీ స్థితియందు ఇంకనూ ఇనుమంతైనను యోచించుచున్నది. ఇకనైనను జిల్లాధికారి వారి దిక్కు జూచునా?

జహంగీరాబాద్ (కాన్పూరు)లో ఈ వత్సరమతి బాధలవలన పంటంతయు నాశనమే యైనది. గ్రామమంతయు పండిన పంట ఖరీదు షుమారు రు 1348 యుండును. కాని ఈ గ్రామము చెల్లించవలసిన శిస్తు ౩౮౫౬౮. ఇంతేగాదు. గ్రామమంతటి వర్షపు ఖర్చు షుమారు 13000 ఉండును. శిస్తులను తోసిపేసితిమి తగ్గించితిమి అనుట యొక నాటకము. అది వట్టి బూటకము. ఒకవేళ కొంచెమిచ్చియుండినను ఉండును. అధికారులీ స్థితి గమనించియైనను రైతుల బాగుకై ధ్యానముంతురా?

బిరహాంపూరు (కాన్పూరు) జమీందారులు రైతుల నీ క్రింది విషయమున నతి నిర్బంధము గావించుచున్నారు. రైతులు పశువులను మామూలు చాగర పొలములలో నికమీద మేపుకొనరాదు; వారికై ప్రత్యేకింపబడిన పుల్లరి బీళ్ళలోకూడ నిక మీద నెట్టి ప్రవేశమును యివ్వబడదు; అతిక్రమించి ప్రవేశించిన బందెలదొడ్డికి తోలి బందె వసూలు చేయబడును; అక్రమ ప్రవేశముక్రింద వారు శిక్షింపబడుదురు. అని ఈ కారణమున రైతులు నిరాధారులును దుఃఖితులునై యున్నారు. వా[illegible]

(5 వ పుట 3 వ కాలము కడపట చూడ[illegible]

# దానధర్మము లేల?

## మోటార్లదొర హెన్రీ ఫోర్డు.

అనువాదకుడు:—మరుపూరు కోదండరామరెడ్డి గారు.

(మోటార్ల నిర్మాణమునందు ప్రథముడై లోక ప్రసిద్ధిగాంచిన తత్వవేత్త, వర్తకుడును, యదార్థ మానవహృదయము గలిగిన ధనికుండును హెన్రీఫోర్డుగారు. 'నా జీవితము, కృషి' అను పొత్తమున కొన్ని నూతన సత్యములు వెల్లడించియున్నారు. పనివాడు ఒక భాగస్థుడే అని మరువరాదని తమ కొంపెనీ వ్యాపారమున దిన కూలి రూపాయలిచ్చు యీ దొర మొదట యత్రాధికారులకు తన సిద్ధాంతములచే భీతావహము కల్పించినారు. వీరి అభిప్రాయములు 'ఫోర్డిజం' అని ఒక నూతన మతమయినది. ఫ్రాంసులో సిట్రోన్ మోటారు కంపెనీవారు వీరి సిద్ధాంతముల నవలంబించిరి. ముందు ముందు వాణిజ్య ప్రపంచమున యీ సిద్ధాంతాలు ఒక ప్రచండ విప్లవము కలిగించునని ఎన్నబడుచున్నది. లాయిడ్ జార్జిగారు ఫోర్డును పారిశ్రామిక ప్రవక్త అని పొగడిరి. తన గ్రంథమున దానపరాయణతను గూర్చి ఇట్లు వ్రాయుచున్నారు.)

నాగరిక మానవకోటియందు దానము చేయవలసిన ఆవశ్యకత ఏల యేర్పడియుండవలయును? ధర్మపరాయణమైన హృదయమును నే నధిక్షేపించుట లేదు. అవసరమునందు ఒక తోడి మానవునిపట్ల దయాశూన్య శిలాహృదయులము గాకుండ సర్వేశ్వరుడు మనల రక్షించును గాక! మానవసానుభూతి మాహాత్మ్యమైనది, కావుననే చల్లనై లాభనష్టము లెక్కించు ప్రవృత్తి దీని స్థానమును ఆక్రమించుకో జాలదు. మానవసానుభూతి ప్రేమలు పునాదులుగా లేని అభివృద్ధి కృషులు వ్యర్థములు. ప్రజల సహాయము చేయుటకే ప్రతి పరిశ్రామిక కార్యమును ప్రారంభింప బడుచున్నది. ఇక లోపమెక్కడనన, యీ గొప్ప అద్భుత ఉద్దేశ శక్తిని అతి స్వల్ప ఆశయములకు వినియోగించుచున్నాము. మానవ ప్రేమ, సానుభూతులే క్షుద్బాధితుల మంటను ఆర్ప ప్రేరేపించుచో మన మధ్య క్షుత్తునే లేకుండ నిర్మూలించవలయునను విశాలవాంఛనే ఏల అవి ...ంచరాదు? ప్రజలను వారి కష్టములనుండి ఉద్ధ...షు చాలినంత సానుభూతియే మనకుండుచో ... వారిని కష్టముల సమీపమునకే పోకుండ రక్షింపగల సానుభూతిని మనము కలిగియుండవలయును.

ఇచ్చుట బహు సులభము; యిచ్చుటకే చోటు లేకుండ చేయుట బహు కష్టము. ఇచ్చుటకు అవకాశమే లేకుండుటకు ప్రప్రథమమున కేవలము ఒక వ్యక్తిని వదలి యీ బాధకర దుస్థితికి హేతువుల అతని వెనుక నక్కియున్న వాటిని ఆరయవలయును, ఇక యీ మధ్యకాలములో తాత్కాలిక కోప శమనములో తృప్తిచెందక అతనికి సహాయము చేయవలయును. లోతులో కనబడకుండా వుండే కారణాల గ్రహించుటే కష్టముగా స్ఫురించుచున్నది. చాలా మందిని ఒక లేద సంసారమునకు సహాయము చేయునట్లు చేయవచ్చునుగాని, లేదరిక సమూల నిర్మూలనముపట్ల వారి మానసములు లగ్నమగునట్లు చేయుట దుష్కరము.

వృత్తిగా మారిన ధర్మము, వ్యాపారాంతమై పోయిన మానవసేవా సిద్ధాంతములు ఎట్టివైనను గిట్టవు. మానవ సహాయకత్వము నిబంధింపబడి సంఘరూపమును బొంది, వ్యాపార సరళినై వృత్తిగా ఎన్నబడిన మరుక్షణమువందే దాని హృదయము అంతరించిపోవును. ఇక అది చైతన్యశూన్యమై కృత్రిమ పదార్థములచే కప్పబడిన ఒక వస్తువుగా మారిపోవును.

మానవులు చేయు యదార్థ సహాయకత్వము జాబితాలలో విభాగింపబడుటగాని ప్రకటనచే వ్యాప్తినొందుటగాని ఎన్నడూ ఎరుగదు. అనాథ శరణాలయములలో కంటె ఎక్కుడు మంది అనాథ యుక్షుద్రులు వ్యక్తులచే వారివారి ఇండ్లలో పూర్ణ ప్రేమతో పాలింపబడుచున్నారు. వృద్ధుల నికేతనము లందుకంటె ఎక్కుడు సంఖ్య ముసలివారు స్నేహితుల ఆశ్రయములపొంది బ్రతుకుచున్నారు. పరపతిసంఘములకంటె కుటుంబములు అన్యోన్యసమితుల మధ్య ఎక్కువ ఋణసహాయముల గావించుకొనుచున్నవి, అనగా మానవ సంఘము మానవ సిద్ధాంతములపై తనుతానే సంరక్షించుకొనుచున్నది. పై సహజదాన ప్రవృత్తిని వ్యాపారాంశముగా చేయబడుటను మన మెంతవరకు నిరోధింపవలయునను నదే గంభీర సమస్య. ఒక వృత్తిరూపమును దాల్చిన దానము చైతన్య విహీనమగుటయే గాక సహాయకారియగుటకంటె ఎక్కుడు హానికారి యగుచున్నది. దానము పొందినవారిని అది న్యూనపరచి వారి ఆత్మగౌరవమునకు నిషా గలుగ చేయుచున్నది. దీనికి సరిపోలదగినది భావోద్రేకమునకు కొట్టుకొనిపోవు భూరిమానసికోద్రేక పరంపర. కొన్ని యేండ్ల క్రితము 'సేవ' మనకందరకు చేయబడదగినది అను అభిప్రాయము ప్రబలియుండినది. లెక్కలేనంతమంది పదుద్రేకజన్య 'సాంఘిక సేవల' బొందిరి. యిట్లు మన పరిజనులయు ప్రతి నిమిషము సహాయమునకై ప్రతీక్షించుచు శిశువువలె అసాహాయ్యమునకు లోని కావించినది. దీనిచే పరిజనులకు సహాయముచేయు ఒక క్రొత్త వృత్తి యేర్పడినది. ఇది పరికించనీయమైన సేవానిరతికి అవకాశము గల్పించినదిగాని, ప్రజలు తమపై తాము ఆధారపడు శక్తిని వృద్ధి చేయలేదు. మరియు యీ సహాయమునకు హేతుభూతమైన ప్రజల దుస్థితిని నివారింపనైనను లేదు. తాను తనపై ఆధారపడుట తనకు శక్తిని గూర్చకపోవుటయేగాక ఒక లోప స్వభావమును వృద్ధిచేసినది, మరియు తమ దగ్గర సహాయముపొందినవారి పట్ల 'కృతఘ్నులు' అని గూర్చి చాలామంది ఆయాసపడుచున్నారు. దీనికంటె సహజమైనది వేరొండులేదు. మన దానము అనబడుచున్న దానిలో యీ స్వల్ప తమాంశము యదార్థదానము. ఇది సానుభూతి సహాయక బుద్ధులతో కూడుకొని హృదయపూర్వకముగా నొసంగబడుచున్నది. యిక రెండవ విషయము, యే వ్యక్తిగాని తాను సదా దానమును బొందు స్థితియందుండుటకు యిచ్ఛగింపడు.

ఇట్టి సాంఘికసేవ వినాగదూషిత పరస్పర సంబంధముల గల్పించును; దానమును గ్రహించువాడు తీసుకొనుటచే తాను క్షుద్రపరుపబడితినని భావించుచున్నాడు. దాన పరతంత్రత పరిస్థితుల సరదుటెట్టుటకు యిప్పుడు సహాయకారి కాలేదు; దానమునకే చోటులేకుండ చేయజాలని ప్రయత్నించని దాన విధానము తన యథార్థ ధర్మమును నెరవేర్చుట లేదు. అది పూరక తనకు ఒక పనిని మాత్రము కల్పించుకొనుచు, ఉత్పత్తి చేయజాలని అంశము జాబితాలో చేరుచున్నది.

సంపాదించుకొని బ్రతుక శక్తిలేనివారిని ఉత్పత్తి దక్షములుగాని తరగతినుండి గొనిపోయి ఉత్పత్తిచేయగలిగిన శాఖయందుంచిన దానము అనవసరమగుచున్నది. మా అనుభవముచే చేతులులేనివారు కాళ్లులేనివారు గ్రుడ్డివారు కూడా ఫ్యాక్టరీలయందు కొన్ని పనులకు పనికివత్తురని నేను కనుగొంటిని. యంత్రమయమైన శాస్త్రీయ పరిశ్రమ తమ్ము సమీపించువారినందరిని మ్రింగివేయు ఒక పెనుభూతము వలెనుండ అవసరములేదు. అట్లగుచో అది జీవితమున తన స్థానమును ఆక్రమించుకొనుటలేదు. ఒక పరిశ్రమలో సంపూర్ణ బలవంతులు దుర్బలులకు

విజ్ఞానవంతులు చేయవలసిన పనులున్నవి. ఇప్పటి పరిశ్రమల అంతర్భాగములనే యెఱుంగని బలముగ తెలిసికొనువాని తెలివితేటలను మాత్రమే ఉపయోగపడునటుల జేయవలసియున్నది. ప్రాచీనకాలమందు తెలిసికొనువాడు స్పర్ధగా కేవలబలమును ఉపయోగపడునటుల నేర్చియుండిరి. అది చాలా దురాశ.

కేవలతో మాత్రమే పనిచేయు ఒక యంత్రపు పనివాడు తన సామర్థ్యమునకు తెచ్చిన సంపాదించు కోజాలడు. అందుచే అతనికి ధనము మిగులదు. కాబట్టి స్వాతంత్ర్యమునందు తన బిడ్డల పోషణార్థము శ్రమించుటతో ధర్మసంస్థల పోషణార్థము కూడ ప్రయాస పడవలసియున్నది.

నవీనయుగ కేవలము ఆవశ్యకము. పరిశ్రమలయందలి సూక్ష్మశాఖలు ప్రతివానికి పనిని కల్పించు చున్నవి. ఇప్పుడు యీ పరిశ్రమలయందు వున్న గ్రుడ్డివారి సంఖ్యకంటె గ్రుడ్డివారు పనిచేయు స్థానముల సంఖ్య యెక్కువగా యున్నది. కుంటివారికంటె కుంటివారు చేయు పనులు జాస్తిగాయున్నవి. ఇందుచే దృష్టిదోషము గలిగి పౌర ధర్మ సంస్థల పోషణకు పాత్రుడని యెన్నబడినవాడు పనియందు ప్రవేశించి మంచివానివలె తానును సంపాదించుకొనవచ్చును. ఒక మంచివానిని ఒక కుంటివాని స్థానమున పెట్టుట చాలా నష్టదాయకము; యిట్లే గ్రుడ్డివానిని తట్టలల్లుట పనియందు పెట్టుట జైలులో నేరస్థుల రాళ్లు పగులగొట్టుట మొదలుగాగల పనికి మాలిన పనులందు పెట్టుట చాలా నష్టదాయకము.

## చెరసాల యేట్లుండవలయును,

ఒక జైలు తన ఖర్చులకు కావలసిన ధనమును న్యాయము తానే సంపాదించుకొనునట్లుండవలయును. యింతేగాక లోపల జైలు బయట తన కుటుంబమును పోషించు శక్తిగలిగి యుండవలెను; కుటుంబము లేనిచో బయటికి వచ్చినప్పుడు తన జీవితమును మంచి మార్గమున నడుపుటకు తగిన ధనమును నేకరించవలయును. నేను ఖైదీలుగా వీరిచే పనిచేయించవలసినట్లు చెప్పుటలేదు. అది ఉచ్చరింప రానంత గర్హ్యమైనది. మన మిప్పటికే జయిలుపనికి మించి చేసియున్నాము.

తప్పు స్థానమున ప్రారంభించితిమి. జైళ్ల నన్నిటిని ఉత్పత్తి స్థానములుగా మార్చి ఖైదీలకు ప్రజలకు కూడా ప్రయోజనకారులుగా మార్చవచ్చును. జైలులో పారిశ్రామిక కృషి చేయరాదని బుద్ధిహీనులు చేసిన కొన్ని తెలివిమాలిన శాస్త్రములు గలవు. నేను అనుమతి మన్నించుకొనినచో ప్రతి జాతి యందును వున్న పనివారిందరు చేయుదగిన దానికంటె యెక్కువ పనియున్నది.

## దానపరతంత్రతకు చోటు లేదు.

యే పరిశ్రమనుగాని సేవకొరకై నడిపించుచో దానపరతంత్రతానశ్యకతను నిర్మూలించును. దాన పరతంత్రత యొక్క అదన్యము యెంత ఘనమైనను స్వశక్తిపై నమ్మకమును ఒక వ్యక్తికి గలిగింప జాలదు. ఒకని జీవితావసరములకు తన మీదనే ఆధారపడియుండుట ముఖ్యము. ఒక సంఘము తనకు గలిగిన దానితో తృప్తిపడియుండుట మే లైనగుణము అవగా, స్వల్ప స్వల్ప విషయముల పట్ల అతృప్తిగాక ఇప్పుడు చేసినదంతయు గుడ్డికు రాను గా చేయబడిగలదు చేయబడవలెను. అని నమ్మి, విశాలమైన స్వాతంత్ర్యకేతమైన అతృప్తిగా అది యుండవలయును, సేవోద్దేశముతో నిర్మింపబడిన పరిశ్రమ పనిచేయు ప్రతి కుటుంబముగూడ తనపై తాము ఆధారపడుటకు తమ్ము తాము పోషించుకొనుటకు తగిన కూలిలం బొందగలదు. ప్రపంచము యెక్కువ పనిచేయుటకు ప్రోత్సహించుటకు తన కాల ధనములను వెచ్చించు దానపరాయణత, ప్రోరక యిచ్చుచు సోమరితనమును ప్రోత్సహించు దానముకంటె మునుపటిదైనది; ఇతర విషయముల వలనే దాన పరతంత్రతకూడా ఉత్పత్తి దక్షమై యుండవలయును; అది అట్లే కాగలదని నా విశ్వాసము. యీ మాత్రానుగుణ్యముగ ఒక వాణిజ్య పాఠశాలను ఒక ఆసుపత్రియును నెలకొల్పి, దయా స్థానములుగా యెన్నబడుచున్న యీ సంస్థలు తమ్ము తాము పోషించుకొనగలవా యని పరీక్షించి అట్లనే తమ్ము తాము పోషించుకొనగలవని కనుగొన గలిగితిని.

## అదన్య ప్రాయమైన వాణిజ్య పాఠశాల.

సాధారణ పద్ధతులమీద నడుపబడుచున్న వాణిజ్య పాఠశాలలన్న నాకు సానుభూతి లేదు. అచట బాలుర యే స్వల్ప జ్ఞానమునుబొంది జైటికి రాగానే దానియుపయోగమును మరచిపోవుచున్నారు పారిశ్రామిక పాఠశాలను, సాధారణ పాఠశాలలకు తగిన పంకనముగా వాణిజ్య పాఠశాలలుండక బాలుర ఉత్పత్తి దక్షులగుటకు మార్గమై యుండవలయును. వారిని పనికిమాలిన పనులయందుపయోగించి చిల్లర వస్తువులచేయించి వాటిని పారవేయుచుండిన వారికిని అభిరుచి కలుగనేరదు. మరియు వారి పాక్కగు విజ్ఞానమును పొందజాలరు. విద్యాభ్యాస కాలమందు బాలుడు ఉత్పత్తి చేయజాలడు; ఇట్టి పాఠశాలలు ధర్మములచేతనే దప్పవిద్యార్థి పోషణ యే విషయములను గల్పింపజాలవు. 'చాలమంది బాలురకు పోషణ అవసరము. మొదట చేతికి యే పని దొరికినను దానిని చేయవలెను. ఒక పనిని యేరికొను అవకాశము అతనికి లేదు.

ఈ విధముగా విజ్ఞాన శూన్యముగా బాలుడు జీవితమున ప్రవేశించుచున్నాడు. ఆధునిక పరిశ్రమలు కొంతశక్తిని, కొంతసామర్థ్యతలను కోరుచున్నవి. పాఠశాల త్వరగా వదలినను, లేక ప్రోత్సకాలముండినను, యిది లభ్యపడుట లేదు. బాలునికి రుచిని గల్పించుటకు అతనికేదో ఒక చేతిపని నేర్పుటకు కొన్ని పాఠశాలలయందు ప్రవేశపెట్టినను, సామాన్య బాలుని ఉత్పత్తిదక్షమైన ప్రవృత్తిని వృద్ధిచేయ వాస్తవిక కాలవిభాగమునకు తోడ్పడుచున్నది.

బాలుర విద్యాభ్యాస కాలకాలముల గూర్చియు అదే సమయమున విశాలి దక్షమైన మార్గమున పారిశ్రామిక విద్యను బోధింపగల శాస్త్రాలను హోరేశ్ మాన్ ట్రేడ్ స్కూలు అను దానిని 1916 లో నెలకొల్పితిని. దీనికి దాన ప్రవృత్తిని మేము అంటించము. పాఠశాలల త్వరగా విడవలసివచ్చిన బాలురకు సహాయము చేయవలయునను వాంఛయే దీనికి బీజము. మొదటినుండియు మూడు ప్రధాన సూత్రముల మేము పాలించితిమి. మొదటిది బాలుని బాలునిగనే యుంచవలయును. అకాలము మునుపే అతనిని పనిమనిషిగా చేయరాదు; రెండవది బాలుని విశ్వవిద్యాలయపు విద్య పారిశ్రామిక విద్యతో సమానముగా పరిపాలింపవలయును; మూడవది పనికివచ్చు సామానులనే చేయించి తనపనిమీద ఒక విధమైన బాధ్యతను బొందిన గర్వమునుబొందునట్లు చేయవలయును. పారిశ్రామిక అవసరములకు పనికి వచ్చు వాటినే అతడు తయారుచేయును. యీ పాఠశాలయందు 12, 18 యేండ్ల మధ్య బాలురందరు చేరవచ్చును. యిందు ఉపకారవేతనముల పద్ధతి గలదు. పాఠశాల ప్రవేశించగనే బాలునకు 400 డాలర్లు (డాలరు మూడురూపాయలు) ఉపకార వేతనము యొసగబడుచున్నది. పని తృప్తిగా నుండిన యెడల 600 లకు పెంచబడుచున్నది.

ఆ బాలుని విద్యాభివృద్ధి పారిశ్రామికాభివృద్ధి లను తెలుపు ఒక పట్టి వుంచబడుచున్నది. దీనినిబట్టి వేతనాభివృద్ధులు కలుగును, యీ ఉపకారవేతనముగాక ప్రతి బాలునికి మాసాంతమున కొంత స్వల్ప మొత్తము నొసగబడుచున్నది. యిది తాను మిగిల్చిన పద్దుక్రింద పాఠశాలయందే దాచబడుచున్నది. యీ ధనమును అత్యవసరములకు పాఠశాల అధికారుల సమ్మతిమీదనే దప్ప పాఠశాలను విడుటలోపల వుపయోగించరాదు.

మొదటదినమున మూడు వందలు పాఠశాలయందు ఒకవంతు కర్మాగారమునందు పనిగలిగియుండును. యీ అనుదిన మార్పు అభివృద్ధి నిరోధకారి అని కనుగొనబడి వారమునకు ఒకసారి మార్పు చేయబడుచున్నది. ఉపాధ్యాయులు అత్యంత నిపుణులు. మోటార్లను ఉత్పత్తిచేయు యంత్రమే (ప్లాంట్) వారి పఠన నియుగ్రంథము. యితర విశ్వవిద్యాలయములకంటె యిది మంచి అను భవపరిజ్ఞానములను గూర్చుచున్నది. గణితశాస్త్రము కర్మాగార సమస్యలతో కలిపి నేర్పబడుచున్నది. కంట్లమొదట ఒక కార్యమును చేసి చూపబడుచున్నది. పట్టణకోటములు, ఖండములు వారికి పుస్తకములోని గీతలుగాక, తింగిపూరుకు సంపుసామానులు ఆఫ్రికా మొదలగు దేశమునుండి వచ్చు సామానులు వానిమూపబడి వివరింపబడుటచే ఆదేశములు పుస్తకములో గీతలుగాక చైతన్యముతో గూడుకొనిన జీవకాంతములుగా బాలునికి స్ఫురించును. యిట్లే సైన్సుకూడా నేర్పబడు చున్నది. పాఠశాలకు అన్ని వస్తువులుగలిగిన ఒక మంచి ప్రాక్టికల్‌లు. బాలుడు ఒక యంత్రమువద్ద పనిచేసి తెలుసుకొని, మరిమొకదానికి పోవును. ఫోర్డుకంపెనీకి కావలసిన నను వస్తువులు అవసరా పరిపంచమందలి వస్తువులను చేయుట వారు తెలిసికొందురు. ఉత్పత్తియయిన వస్తువులను ఫోర్డు కంపెనివారు కొందురు.

(సశేషము)

సంపాదకుడు, ప్రకాశకుడు:— నెల్లూరు వెంకటాద్రినాయుడు; రామకృష్ణ ముద్రాక్షరశాలలో వన్నెపల్లి రామకృష్ణరావుగారిచే ముద్రితము.